జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
శుక్రవారం 05-06-2026
జిల్లా వార్తలు
WWW. DASHANEWS. COM

## చార్మినార్ చెంత కేటీఆర్ సందడి

❖ నిమ్రా కేఫ్‌లో ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్ల రుచి చూసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**దశ, హైదరాబాద్ ప్రతినిధి:** హైదరాబాద్ పాతబస్తీ సంస్కృతికి అద్దం పట్టే ఇరానీ చాయ్ రుచిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆస్వాదించారు. పాతబస్తీ పర్యటనకు వెళ్లిన ఆయన చార్మినార్‌కు ఆనుకుని ఉండే ప్రసిద్ధ 'నిమ్రా కేఫ్ అండ్ బేకరీ'ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందిస్తూ.. "హైదరాబాద్ పాతబస్తీకి వెళ్లినప్పుడు అక్కడి ఇరానీ చాయ్ తాగకపోతే ఆ పర్యటనకు సంపూర్ణత్వమే ఉండదు. చార్మినార్ పక్కనే ఉన్న ప్రముఖ నిమ్రా కేఫ్‌ను సందర్శించి, ఇక్కడి రుచికరమైన ఉస్మానియా బిస్కెట్లు, ఇరానీ చాయ్‌ని ఆస్వాదించాను" అని పేర్కొన్నారు. కేఫ్ సందర్శనకు వచ్చిన కేటీఆర్‌కు నిమ్రా బేకరీ అధినేత, యువ పారిశ్రామికవేత్త అస్లాం బిన్ అబూద్ సాదర స్వాగతం పలికారు. తమకు ఎంతో ఆప్యాయంగా ఆతిథ్యం ఇచ్చినందుకు అస్లాం బిన్ అబూద్‌తో పాటు కేఫ్ సిబ్బంది అందరికీ కేటీఆర్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కేటీఆర్ పాతబస్తీ రాకతో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో సందడి నెలకొంది.

## నందిగామ బైపాస్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

❖ ఇద్దరు యువకులు మృతి



**దశ, రంగారెడ్డి:** షాద్ నగర్ నియోజక వర్గం నందిగామ బైపాస్ రోడ్డులోని గాయత్రి మిల్క్ ప్లాంట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టాటా నెక్సాన్ కారు, హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్‌ను ఢీ కొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను రోషన్ కుమార్ (24), కొత్తూర్ పట్టణ నివాసి, బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా, అలాగే పంకజ్ (19), నందిగామ పట్టణంలో నివాసం ఉంటున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇద్దరూ నందిగామ పట్టణంలోని ఎస్ఎన్ పాలీ ప్యాక్ కంపెనీలో కార్మికులుగా పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రమాదం అనంతరం కారు డ్రైవర్ ఘటన స్థలం నుంచి పరారైనట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సీహెచ్‌సీ షాద్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు..

## క్రీడలను ప్రోత్సహిద్దాం.. మంచి విద్యార్థులను తయారు చేద్దాం: ఎంపి ఈటల రాజేందర్



**దశ, రంగారెడ్డి:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎల్బీ నగర్ లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ 2026 ముగింపు ఉత్సవాల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో చేసిన గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకాలంలో పొద్దున్నుంచి రాత్రి దాకా చదువు తప్ప ఇంకోటి లేదు. అదొక్కటే సరిపోదు, సంపూర్ణత్వం ఇవ్వదు. విద్యార్థికి తనకాళ్ళ మీద తను నిలబడేలా విద్య ఉండాలి తప్ప.. మార్కులే పరమావధి కాకూడదు. అన్నిటినీ తట్టుకొని నిలబడే మానసిక స్థైర్యం అందించేవి క్రీడలు. ప్రభుత్వంతో పాటు అనేక మంది క్రీడాభిమానులు కలిసి ఈ క్యాంప్ నిర్వహించారు. కోచింగ్ ఇచ్చిన టీచర్లకు, ఓపికగా తీసుకువచ్చిన తల్లిదండ్రులకు, నిర్వాహకులకు, అధికారులకు నా హృదయపూర్వక అభినందనలు. మనం కనకూడని వినకూడని అనేక రుగ్మతలు వెంటాడుతున్నాయి.. వాటి నుంచి దూరం చేయగలిగిన సత్తా క్రీడలకు ఉంది. క్రీడలను ప్రోత్సహిద్దాం మంచి విద్యార్థులను తయారు చేద్దామని అన్నారు.

## సెంట్రింగ్ కార్మికులు వెంటనే తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి

❖ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గుంజి శ్రీనివాస్..




**దశ, ఓయూ:** తాపీ మేస్త్రీలను అవమానించే విధంగా మాట్లాడిన సెంట్రింగ్ కార్మికులు వెంటనే తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సెంట్రింగ్ కార్మికుల వ్యాఖ్యలను నిరసిస్తూ సూర్య నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గుంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలు మల్లాపూర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాపీ మేస్త్రీలు బ్రోకర్లు అంటూ మనోభావాలు దెబ్బ తినే విధంగా సెంట్రింగ్ కార్మికులు మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని తీవ్రంగా మండిపడ్డారు. సెంట్రింగ్ కార్మికులు తమను సంప్రదించకుండా రేట్లు పెంచడం, పని బంద్ పెట్టడం వల్ల బిల్డింగ్ యాజమానులతో ఇబ్బంది పడవలసి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సెంట్రింగ్ కార్మికులు దిగివచ్చి పాత రేట్లకే పని నీకు కొనసాగించాలని, తమను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఈ నెల 8 న ఇందిరాపార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కార్యక్రమంలో మల్లాపూర్ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు టీ నాగేశ్వరరావు, నరసింహం నరసింహం, బాలరాజు, గోవిందు, ధర్మారావు,గాంధీ, మున్నారావు,ఆంజనేయులు, దుర్గారావు, సతీష్, వీరయ్య కోటేశ్వరరావు, నరసయ్య,మురళి, నారాయణ,మని,తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే ఉద్యోగ అవకాశాలు

❖ ఉద్యోగాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

❖ నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

❖ నిరుద్యోగ నయవంచన సభలో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**దశ, హైదరాబాద్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో స్థానికులకే ఉద్యోగ అవకాశాల కోసం రాష్ట్రపతి ఉత్తర్వులు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం చైతన్యపురిలో నిరుద్యోగుల నయవంచన సభకు హాజరైన BRS పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం లో లక్ష 60 వేల ఉద్యోగాలిచ్చామని తెలిపారు. 40 వేల ఉద్యోగాలు ప్రాసెస్ లో ఉన్నాయని, ఆ మిగిలిన ఉద్యోగాల నియామక పత్రాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, కాయకష్టం చేసి తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఎదురు చూస్తున్నారు.

బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని ఇతర రాష్ట్రాల ఎన్నికలలో ప్రచారం చేస్తున్నారు... రాహుల్ గాంధీకి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి దమ్ముంటే అశోక్ నగర్ చౌరస్తా కు రావాలి4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని అన్నారు... స్కూటీ లు ఇస్తామన్నారు... రెండున్నరేళ్లు ఇంత వరకు ఇవ్వలేదన్నారు. రావాలని, గస్టులో సరూర్ నగర్ ప్రాంతంలో లక్షలాది మంది నిరుద్యోగులతో భారీసభ నిర్వహిస్తామన్నారు.

ముఖ్యమంత్రి పదవి ఎంతో అత్యున్నతమైనది. ఆ పదవి గౌరవాన్ని దిగజార్చేలా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఎస్సార్ ఫీజు రీ అంబర్స్ మెంట్‌ను తీసుకొస్తే కేసీఆర్ కొనసాగించారన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులకు మంత్రుల పదవులు వచ్చాయి. నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదు ఉద్యోగాలు రాలేదని దయచేసి బలిదానాలకు పాల్పడొద్దు. ప్రభుత్వం పై పోరాడదామని తెలిపారు. తల్లిదండ్రులకు కడుపుకోత రానియొద్దని, బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం మెడలు వచ్చే వరకు మీ వెంటే ఉంటామని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో కేసీఆర్ అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని దద్దమ్మ ప్రభుత్వమని, కనీసం రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోయిందని, 10 సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వం లో అనేక అద్భుతాలు జరిగాయన్నారు. రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు...ప్రశ్నిస్తే ఎదురు దాడి చేస్తున్నారు... అక్రమ కేసులు బనాయిస్తున్నారు.

నిరుద్యోగుల సభతో కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడుదామన్నారు. తెలంగాణ పోరాట స్పూర్తితో పోరాడాలని, ఉద్యోగం రాకుంటే 10 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామన్నారు. నేటి వరకు ఒక్కరికీ ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలు, అబద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో LB నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, BRS పార్టీ రాష్ట్ర నాయకులు ఎనుగుల రాకేష్‌రెడ్డి, హైదరాబాద్ సీటీ యుత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలోని 31వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని వాసన్ లేజర్ ఆస్పత్రి వైద్యం బృందం అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం బ్రాహ్మణ కళ్యాణ మండపంలో వారు ఉచిత క్యాంపు ను నిర్వహించారు. ఈ సందర్భంగా వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి వైద్య బృందం మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించింది.ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ, శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేస్తున్నామని, వాటిని భద్రపరుచుకుంటే రెండు నుంచి నాలుగు సంవత్సరాల వరకు ఎప్పుడైనా ఆసుపత్రికి వచ్చి ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య బృందం కోరింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన చారి, నిస్సి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఇవ్వొద్దు అని పార్లమెంట్ లో పెప్పర్ స్ప్రే

❖ 12 ఏళ్ల నుండి నీళ్ల మీద ఒక పాలసీ లేదు

❖ పవన్ కళ్యాణ్ మీటింగ్ కి పరిమిషన్ ఇస్తే ఏమవుతుంది

❖ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**దశ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రాని కాంగ్రెస్ ఇచ్చిందని ..బిఆర్ఎస్ తెచ్చిందని చెప్పుకుంటారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ పాత్ర కూడా ఉంది గమనించాలి. తెలంగాణ ఇవ్వొద్దు అని పార్లమెంట్ లో పెప్పర్ స్ప్రే వాడారు. పార్లమెంట్ లో బిల్లు పెట్టినపుడు కేసీఆర్, విజయశాంతి లేరు. బీజేపీ సపోర్ట్ చేసింది కాబట్టే తెలంగాణ వచ్చిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ద ప్రెస్ లో అయన మాట్లాడారు. రాం చందర్ రావు మాట్లాడుతూ పెప్పర్ స్ప్రే కూడా తెలంగాణని ఆపలేదు. పార్లమెంట్ లో తెలంగాణకు బేసరత్ గా సపోర్ట్ చేసింది బీజేపీ. 1200 మంది కి పైగా బలిదానాలతో తెలంగాణ వచ్చింది.

12 ఏళ్ళు అవుతున్న ఇంకా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితి ఉందని అన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత విద్యార్థులకి మనం ఏం చేశాం. తెలంగాణ కోసం పోరాటం చేసిన విద్యార్థుల మీద కేసులు పెట్టారు. కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని చెపుతున్నారు.. వాటి కోసమా విద్యార్థులు పోరాడింది. నియామకాల విషయంలో బిఆర్ ఎస్, కాంగ్రెస్ విఫలమయ్యాయి. జాబ్ క్యాలెండర్ ఏమైంది. ఏ యూనివర్సిటీ చూసినా పార్ట్ టైమ్ ఉద్యోగస్తులతో నడుపుతున్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు రాక 60 మంది చనిపోయారు. మనకి రావాల్సిన నీళ్ల కంటే తక్కువ కి కెసిఆర్ ఒప్పుకున్నారు. 12 ఏళ్ల నుండి నీళ్ల మీద ఒక పాలసీ లేదు. తెలంగాణ ప్రజలకి రావలసిన కృష్ణా వాటర్ ని డీకే శివకుమార్ కి రేవంత్ రెడ్డి బహుమతిగా ఇచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు విఫలమయ్యాయని అన్నారు.

## తెలంగాణలో బీర్ల విక్రయాల జోరు

❖ రెండు నెలల్లో 14 కోట్ల బీర్లు అమ్మకం

❖ ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం




**దశ, హైదరాబాద్:** తెలంగాణలో మండిపోతున్న ఎండలు బీర్ల అమ్మకాలకు ఊతమిచ్చాయి. ఏప్రిల్, మే నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా బీర్ల విక్రయాలు భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సుమారు 4 కోట్ల బీర్లు అదనంగా అమ్ముడవగా, మొత్తం విక్రయాలు 14 కోట్లకు చేరినట్లు సమాచారం. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో బీర్ల వినియోగం అత్యధికంగా నమోదైంది. సాధారణ రోజుల్లో 1.5 లక్షల కేసుల వరకు ఉండే అమ్మకాలు, ఎండల తీవ్రత కారణంగా రోజుకు 2.2 లక్షల కేసులకు పెరిగినట్లు తెలుస్తోంది. బీర్ల విక్రయాలు పెరగడంతో ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయం కూడా భారీగా సమకూరుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో మద్యం ద్వారా వచ్చే వార్షిక ఆదాయం సుమారు రూ.10 వేల కోట్లుగా ఉండగా, ప్రస్తుతం అది నాలుగు రెట్లు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వేసవి సెలవులు, పెళ్లిళ్ల సీజన్, అధిక ఉష్ణోగ్రతలు బీర్ల అమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా వ్యాపారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలోని వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లలో బీర్లకు భారీ డిమాండ్ కనిపిస్తోంది. అయితే అధిక మద్యం సేవనం ఆరోగ్యానికి హానికరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎండల సమయంలో మద్యం సేవించడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సూచిస్తున్నారు.

## రావి నారాయణ రెడ్డి సేవలు చిరస్మరణీయం: ఆందోజు రవీంద్రచారి



**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు రావి నారాయణ రెడ్డి 118వ జయంతి సందర్భంగా నాగోల్ సర్కిల్ పరిధిలోని పెద్దఅంబర్పేట్ భూ పోరాట కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి, రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి రావి నారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్రచారి మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీలు, అణగారిన వర్గాల హక్కుల కోసం రావి నారాయణ రెడ్డి చేసిన పోరాటాలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలైన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు నేటి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సామిడి శేఖర్ రెడ్డి, మండల పార్టీ సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహా, మండల కార్యవర్గ సభ్యులు పొన్నాల యాదగిరి, కాటి అరుణ, తైలి మధు, దౌల రాములు, సైదులు ముదిరాజ్, గోపి, వినోద్, ఆవుల యాదగిరి, శాయిని వీరేష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రావి నారాయణ రెడ్డి సేవలను స్మరించుకున్నారు.

# కోహెడాలో సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

❖ పార్టీ శ్రేణులకు పెద్దఅంబర్పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పండుగుల రాజు పిలుపు



**దశ, పెద్ద అంబర్పేట్ :** కోహెడాలో ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని పెద్దఅంబర్పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండుగుల రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గడ్డిఅన్నారం సమీకృత వ్యవసాయ మార్కెట్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు భారీ సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పెద్దఅంబర్పేటలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన పండుగుల రాజు, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో గడ్డిఅన్నారం సమీకృత వ్యవసాయ మార్కెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఆధునిక సౌకర్యాలతో కూడిన మార్కెట్‌లో విక్రయించే అవకాశం కల్పించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈ మార్కెట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం ఈ ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. మార్కెట్ పూర్తయిన తర్వాత రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు, నిల్వ వసతులు, రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. దీంతో రైతుల ఆదాయం పెరగడంతో పాటు వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కోహెడాలో జరగనున్న సీఎం సభకు పెద్దఅంబర్పేట డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలు, కాలనీల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సభ విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని ప్రజలను సమీకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభ వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బాటసింగారం సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధంకి కృష్ణారెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు నాగార్జున్, కాంగ్రెస్ నాయకులు విజయ్ శేఖర్ రెడ్డి, గంటా లక్ష్మారెడ్డి, సుప్రసేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఖలీం, నర్సింగ్ రావు, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభ ఏర్పాట్లపై చర్చించారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..
శుక్రవారం 05-06-2026

# ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





WWW.DASHANEWS.COM

## పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత

❖ పినపాక MPDO సంకీర్త్



**దశ, పినపాక:** పినపాక మండలంలోని అమరారం, కిష్టాపురం, చెఘర్షల, టీ.కొత్తగూడెం, దుగినేపల్లి, జానంపేట గ్రామపంచాయతీలలో పర్యావరణ పరిరక్షణపై గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపు, మొక్కల సంరక్షణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామసభలు అమరారం సర్పంచ్ శోభారాణి, కిష్టాపురం సర్పంచ్ పాపారావు, చెగర్షల సర్పంచ్ లక్ష్మీ భాగ్యలక్ష్మి, టీ.కొత్తగూడెం సర్పంచ్ కనితి సుమలత, దుగినేపల్లి సర్పంచ్ కిరణ్ కుమార్, జానంపేట సర్పంచ్ ఉమామహేశ్వరి అధ్యక్షతన నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో సంకీర్త్, ఎంపీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాల్లో హరితహారం, పరిశుభ్రత కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొట్టిన కారు

❖ తృటిలో తప్పిన పెను ప్రమాదం

**దశ, పినపాక:** పినపాక మండలం ఏడూళ్లబయ్యారం-రంగాపురం ప్రధాన రహదారిపై గోపాలరావుపేట సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంపతులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరు కరకగూడెం మండలానికి చెందిన విద్యుత్ శాఖ లైన్మన్ దంపతులుగా తెలిసింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో చెట్టు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో కారు దానిని ఢీకొట్టకుండా ఉండటంతో పెను ప్రమాదం తృటిలో తప్పిందని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని బయటకు తీసి చికిత్స కోసం పంపించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## తోలెం కమలాకర్‌కు రూ.5 లక్షల LOC అందజేసిన ఎమ్మెల్యే పాయం



**దశ, పినపాక:** పినపాక మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన తోలెం కమలాకర్ అత్యవసర వైద్య చికిత్స కోసం మంజూరైన రూ.5 లక్షల ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు క్యాంపు కార్యాలయంలో కమలాకర్ తరఫున మంకిడి సురేష్‌కు అందజేశారు. ప్రజల ఆరోగ్య సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కమలాకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సహాయంపై కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలవరం బ్యాక్‌వాటర్ బాధితులకు న్యాయం చేయాలి

❖ ప్రభావిత గ్రామాల రక్షణకు కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలి
❖ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**దశ, భద్రాచలం:** పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని గ్రామాలు, వ్యవసాయ భూములు, ప్రజల జీవనోపాధి మరియు మౌలిక సదుపాయాలకు ఏర్పడుతున్న ముప్పుపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (PPA), సెంట్రల్ వాటర్ కమిషన్ (CWC) అధికారులకు గురువారం సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బూర్గంపాడు, అశ్వాపురం మండలాలతో పాటు నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం తదితర గ్రామాలు పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో తీవ్ర ముంపు ముప్పును ఎదుర్కొంటున్నాయని తెలిపారు.

అధికారిక అంచనాల కంటే వాస్తవ పరిస్థితుల్లో మరింత విస్తీర్ణంలో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వందలాది కుటుంబాలు నిర్వాసితులయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి వరదల సమయంలో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం పరిస్థితులను మరింత క్లిష్టతరం చేసే ప్రమాదం ఉందన్నారు. వాగులు, ఉపవాగులు, సహజ నీటి పారుదల మార్గాలపై బ్యాక్‌వాటర్ ప్రభావం వల్ల నీటి నిల్వ సమస్యలు పెరిగి వ్యవసాయం, గ్రామీణ జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.

అశ్వాపురంలో భారత దేశానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన హెవీ వాటర్ ప్లాంట్ భద్రతకు కూడా భవిష్యత్తులో ముప్పు వాటిల్లే అవకాశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభావిత గ్రామాల్లో సమగ్ర శాస్త్రీయ బ్యాక్‌వాటర్ సర్వే నిర్వహించడం, ప్రత్యేక పునరావాస మరియు పునర్నిర్మాణ ప్యాకేజీ ప్రకటించడం, భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించడం, ఉపనదులపై బ్యాక్‌వాటర్ ప్రభావ అధ్యయనం చేపట్టడం, శాశ్వత వరద నియంత్రణ చర్యలు అమలు చేయడం, రక్షణ కరకట్టలు మరియు ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించడం వంటి పది ప్రధాన డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు, నిపుణులతో కూడిన సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించాలని, ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి నిర్ణయాన్నైనా శాస్త్రీయ అధ్యయనం, ప్రజాభిప్రాయం, సంబంధిత వర్గాలతో సంప్రదింపులు లేకుండా అమలు చేయరాదని స్పష్టం చేశారు. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ మరియు సంబంధిత అధికారులు అత్యవసర చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం మాట సద్ది మూట

❖ అటుకెక్కిన 6 గ్యారంటీలుగ్యారంటీలు
❖ అశ్వాపురం మండల BRS పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్

**దశ, అశ్వాపురం:** తెలంగాణ రాష్ట్రంలో అమలు గాని ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానే నిండా ముంచిందని BRS పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన అశ్వాపరంలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం చెప్పిన దొంగ మాటల దారిలోనే మంత్రులు ప్రయాణిస్తున్నారన్నారు. యాసంగి వరి కోత పూర్తి అయ్యి కళ్ళంలో ఉన్న వారి ధన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేని పరిస్థితి లో ప్రవేట్ దళారుల పాలయ్యేనే..15000 రైతు భరోసా ఇచ్చే ఉసే లేదని।ఏడాదికి రైతు కూలీలకు 12000 ఇస్తామన్న సాయం సాయం లాగే మిగిలిపోయిందనిమిగిలిపోయిందని, అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ మాఫీ ఆచూకీ లేకుండా పోయిందన్నారు.

కల్లాల్లోమార్కెట్ యార్డ్లలోధాన్యంతడిసిముద్దాయినారైతు కన్నీళ్లు పెడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు మంత్రులకు ఆలోచన లేదన్నారు. పంటకు 500 బోనస్ ఇస్తామన్నది దేవుడు ఎరుగు కాని రైతుల పండించిన పంటని కొనుగోలు చెయ్యలేని దీనా పరిస్థితిలో ప్రభుత్వం కొన సాగుతుందన్నారు. అరకొర కొన్నటువంటి ధాన్యానికి క్వింటాకి 10 నుంచి 15 కి"లోల మధ్యలో మిల్లర్ల అడ్డ దోపిడితో కొనుగోలు చేస్తున్న తరుణంలో రాష్టం ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోయే...అదేవిధంగా తులం బంగారం,మహిళలకు ఇస్తామన్న 2500, వృద్ధులకు, తంతులకు 4000 వికలాంగులకు 6000 ఇస్తామన్నా పెన్షన్ మాట సద్ది మూటలాగే ఉంది...విద్యాశాఖలో ఇప్పటికి ఆగని విద్యార్థుల మరణాలు మరియు ఫుడ్ పాయిజన్ కేసులు,100 రోజుల్లో అన్ని పథకాలు అమలు చేస్తామన్నా గ్యారంటీలను దాదాపు మూడున్నర సంవత్సరాలు కావస్తున్న అమలు కానీ 6 గ్యారెంటీలు...6 గ్యారెంటీలు 420 హామీలను అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర లేచి ప్రజలకు చెప్పిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మీ ప్రభుత్వం మీద మీ పాలన మీద నమ్మకం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించి సొసైటీ ఎన్నికలు కూడా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అతి త్వరలోనే గద్దగించి ప్రజలు సరైన గుణపాఠం తెలియజేస్తారని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మర్రి మల్లారెడ్డి,కంచుగట్ల వీరభద్రం, కందుల కృష్ణార్జునరావు, దైదా నారాయణరెడ్డి, కొల్లు మల్లారెడ్డి, సూదిరెడ్డి గోపిరెడ్డి, లక వెంకటరమయ్య, గద్దాల రామకృష్ణ, గొర్రెముచ్చు వెంకటరమణ, బొర్రా శ్రీను, చల్లా రాజేష్, శివారపు డాక్టర్ బాబు తదితర యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదమే నా బలం, చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవలోనే ఉంటా

❖ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు

**దశ, కొత్తగూడెం:** రాజకీయాలకు అతీతంగా, తన పుట్టిన గడ్డైన పాతపాల్వంచలో మాజీ మంత్రి, ప్రజానాయకుడు వనమా వెంకటేశ్వరరావు శ్రీమతి వనమా పద్మావతి పాతపాల్వంచ ప్రజలు, అభిమానులు, పాతతరం నాయకులు, స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వనమా గారు మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదమే నా బలం. నా జీవితం ఒక తెరిచిన పుస్తకం. ప్రజల ఆదరణ, అభిమానుల అండదండలతోనే అంచెలంచెలుగా రాజకీయంగా ఎదిగాను. పాతపాల్వంచ గ్రామంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన నేను, గ్రామ సర్పంచ్‌గా ప్రజాసేవను ప్రారంభించి,




మున్సిపల్ చైర్మన్‌గా, ఆర్టీసీ చైర్మన్‌గా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసే అవకాశం ప్రజల వల్లే దక్కింది అని అన్నారు. వనమా దంపతులతో కలిసి పాత జ్ఞాపకాలను పంచుకుంటూ భావోద్వేగ క్షణాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో హరి సత్యనారాయణ, శేషం రాజు, జాన్మియా, గంధమల రాజయ్య, ముత్యాల వీరభద్రం, పరిటాల విష్ణుమూర్తి, దేవదానం,అల్లం వెంకట్రామయ్య, మాజీ ఎమ్మెల్యే పిచ్చయ్య గారి మనవరాలు జయమ్మ,చాంద్ పాషా, Sk ఖాసిం, ముత్యాల రమణమూర్తి, కార్పొరేటర్లు బత్తుల మధుచంద్, జీవీఆర్, గుణచరిత్, పాత పాల్వంచ ప్రజలు, ముత్యాల ప్రవీణ్, బత్తుల నాగరాజు, కిలారి సుజాత, డాక్టర్ మస్తాన్, వాటర్ ప్లాంట్ గౌస్, పిల్లల గంగాధర్, బొందిలి శేషగిరి, యాదయ్య, ఏనుగుల శ్రీను, మిరియాల అలివేలు జూపెల్లి దుర్గాప్రసాద్, కంచర్ల రామారావు, వాసుమల్ల గౌతమ్, అల్లి సాయికిరణ్, ప్రణయ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం అధారిటీకి మాజీమంత్రి హరీష్ రావు లేఖ

❖ లేఖను పోలవరం ప్రాజెక్టు అథారిటీకి అందజేసిన BRS పార్టీ ముఖ్య నాయకులు



**దశ, భద్రాచలం:** భారతరాష్ట్రసమితి (BRS) పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు ప్రాంతాలకు చెందిన పార్టీ నాయకులు గురువారం పోలవరం ప్రాజెక్టు అథారిటీ (PPA) అధికారులను కలిసి, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ తన్నీరు హరీష్ రావు గారు రాసిన వినతిపత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు కారణంగా భద్రాచలం డివిజన్‌లోని వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా భద్రాచలం, బూర్గంపాడు, సారపాక, అశ్వాపురం, మణుగూరు ప్రాంతాలు పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో ప్రతి ఏడాది వరద ముప్పును ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. 2022 గోదావరి వరదల సమయంలో లక్ష మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారని, భద్రాచలం పట్టణంలోని అనేక ప్రాంతాలు నీటమునిగాయని, వేలాది కుటుంబాలు తీవ్ర ఆస్తి నష్టాన్ని చవిచూశాయని వివరించారు. అయినప్పటికీ బాధితులకు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో పరిహారం, పునరావాసం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్ రావు గారు తమ లేఖలో పేర్కొన్న విధంగా పోలవరం వల్ల నష్టపోయిన ప్రజలకు తక్షణ నష్టపరిహారం, ముంపు బాధిత కుటుంబాలకు పునరావాసం, భద్రాచలం పట్టణానికి శాశ్వత వరద రక్షణ చర్యలు, బూర్గంపాడు ప్రాంత రైతులకు పరిహారం, ప్రభావిత గ్రామాలకు రక్షణ కరకట్టల నిర్మాణం, అలాగే భద్రాచలంలో ప్రత్యేక పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలపై పోలవరం ప్రాజెక్టు కారణంగా పడుతున్న సామాజిక, ఆర్థిక, పర్యావరణ భారాన్ని కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ వెంటనే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని BRS నాయకులు కోరారు.

పోలవరం బాధితులకు న్యాయం జరిగే వరకు BRS పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు ప్రాంతాలకు చెందిన BRS నాయకులు, ప్రజా ప్రతినిధులు, పోలవరం ప్రభావిత గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పినపాకలో గాలివాన భీభత్సం

❖ పలు గ్రామాల్లో ఇళ్లు, విద్యుత్ స్థంభాలు నేలమట్టం
❖ ఆయా గ్రామాల్లో అధికారుల పరిశీలన



**దశ, పినపాక:** పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం రాత్రి గాలివాన భీభత్సం కారణంగా సుమారు 40 ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పూరిగుడిసెలు, రేకుల ఇళ్లు చెట్లుపడి పూర్తిస్థాయిలో నేలమట్టం అయ్యాయి. గాలిదుమ్ము కారణంగా దెబ్బతిన్న ఇళ్లను, విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ ఏడీఈ ఉమామహేశ్వరరావు, పినపాక తహసిల్దార్ శ్రీనివాసరెడ్డిలు పరిశీలించారు. గురువారం పినపాక విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్‌తో కలిసి దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, స్తంభాలను పరిశీలించారు. ఈ ఘటనలో సుమారు రూ.60 వేలకుపైగా నష్టం సంభవించినట్లు ప్రాథమిక అంచనాలు వెల్లడించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టారని, సాయంత్రం లోగా విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరిస్తామని ఏడీఈ ఉమామహేశ్వరరావు తెలిపారు.

గాలివాన కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా ఏడూళ్లబయ్యారం గ్రామానికి చెందిన రైతు ఆవు కూడా విద్యుత్ వైర్లు తగిలి షాక్‌తో మృతిచెందింది.